# క్రైష్

## శ్రీరంగం

రోహిణీ ఎండలు హైదరాబాదును నిప్పుకుంపటిలా చేసేసేయి. రోడ్లమీద జనం పలచబడ్డా, హోటళ్ళలో, బస్సులలో, సినిమాలలో క్రిక్కిరిసి ఉన్నారు. వీటన్నింటికంటె ఎక్కువగా సికిందరాబాదు రైల్వేస్టేషనులో లైనులో నిలబడ్డ వాసుకు ముందర నించి వెనుకనించి చమట కంపు కొట్టే మనుష్యులు.

సీలింగు ఫానునించి వేడిగావస్తున్న గాలివేడితోబాటు మనుష్యుల కంపునుకూడా వ్యాపింపజేస్తూంది.

కోలాహలంగానూ, జనంతో నిండిపోయిన ఆ ప్రదేశాన్నిచూస్తూ ఎండలుకూడా వీరిని యింట్లో ఉండేటట్టు చేయలేకపోయేయి అనుకున్నారు. ఇంతలో ఎవరో వెనుకనించి ముందరకు జరుగు అన్న మాటను సంకేతంతో ముందుకు పొడుస్తూ సూచించేడు.

**కథల పోటీలో రెండవ బహుమతి రూ. 2,000 పొందిన కథ**

"అలా త్రోయడం ఎందుకుబాబూ నోటితో చెప్పొచ్చుగా" అన్నాడు. అతనుఅన్నాడు గాని ఎవ్వరూ అతని మాటల్ని పట్టించుకున్నట్టులేదు. తిరిగి ముందరకు త్రోసేరు.

పడేందుకు ఆస్కారంలేదు. ముందూ. వెనుకా మనుష్యులు ఉన్నారు. తన చొక్కా ముందు భాగం వెనుకభాగం చెమటకు తడిసిపోయింది. అది తన చెమటకాదని తనకి బాగా తెలుసు. ముందు

వల్లని విగ్రహం వెనుక వాళ్ళంతా వెంట్రుకలు ఉన్నవాడూ తెగ చెమటకార్చేస్తున్నారు. అందులోంచి వస్తున్న దుర్గంధం రైల్వేవాళ్ళు యిలాంటి క్యూలువున్న స్థలంలో మాత్రం ఏ.సీ చేయిస్తే బాగుండును అని అనుకున్నాడు.

క్యూ మెల్లగా ముందుకు సాగుతుంది. ఇంకోముగ్గురే.

యింతసేపూ చొక్కాతడిసింది. ఇప్పుడు పాంటుకూడా తడవడం మొదలవుతూంది.

మెల్లగా తొడలకు తగిలింది చమట. టికెట్ కౌంటరులో టికెట్ యిచ్చేవ్యక్తి మెల్లగా కూర్చున్నాడేమో, మెల్లగా ఏమీ తొందరలేనట్టు మందకొడిగా తనపని చేసుకుంటున్నాడు.

రైల్వే గడియారాన్ని చూసేడు వాసు. పన్నెండుకు యింకా పదినిముషాలు ఉంది. అంటే తను గంటన్నరనించి ఈ జనం మధ్యలో నలిగిపోతున్నాడన్నమాట.

ఆ భావనరాగానే అతనిలో చిరాకూ, కోపం వచ్చేయి. "ఒకొక్కళ్ళకీ యింతసేపు తీసుకుంటే ఎలానయ్యా అసలుకే ఎండాకాలం" అన్నాడు.

కౌంటరు కన్నంలోంచి రెండుకళ్ళు తనుచూసి, అది నీఖర్మ అన్న భావంతో తిరిగి సుస్తీగా తన పనిలో మునిగిపోయేయి.

"వీళ్ళదగ్గర చకచకే లేదండీ" అన్నాడు ముందరవున్న అతనితో వాసు. ఇతని మాటలు వినపడ్డా దీనికి అతని దగ్గర జవాబు లేదేమో విననట్టు నటించేడు అతను.

ఇంకో పది నిముషాలు. తన ముందరవున్న ముగ్గురూ వెళ్ళిపోయేరు. తను కౌంటరు దగ్గరికి నిలబడి లోపలివ్యక్తిని చూసేడు.

తెల్లటిచొక్కాతో నుదిటిమీద ఎక్కడా స్వేద బిందువులు లేకుండా ఉన్నాడు అతను.

సన్నగా తెరలు తెరలుగా యుడిక్లోన్ వాసన కౌంటరు దగ్గరినించి వస్తూంది.

"ఎక్కడికి వెళ్ళాలి మాష్టారూ? అన్నాడు అతను తల ఎత్తకుండానే.

"విజయవాడ" అన్నాడు వాసు.

"యిరవై అయిదు రూపాయలు అన్నాడు అతను తల ఎత్తి. వాసు పర్సుతీసి అందులోంచి యాభై రూపాయలనోటు అందించేడు అతను అందుకుని డ్రాయరులో వేసుకోబోతూ ఏదో అనుమానం వచ్చినవాడిలా తిరిగి బయటికితీసి రెండు చేతులతో తడిమాడు.

వాసుకి కొంచెం అసహనం అనిపించింది.

"అలా ఏం చూస్తున్నారు. దాన్ని నేను ఇంటిలో తయారుచేయలేదులెండి" అన్నాడు వ్యంగ్యంగా.

"ఆ సంగతి యిప్పుడే తేల్చేస్తాను" అంటూ అతను

అదే వ్యంగ్యం ధ్వనించే గొంతుకతో అని ఎదురుగుండావున్న ట్యూబులైటుకి నోటునిపెట్టి చూసేడు. నిర్వికారంగా, ఏ భావసంపదాలేని అతని ముఖంలో చిరునవ్వు కదలాడింది.

నోటుని క్రిందకుదింపుతూ వాసుని వొకసారి చూసి "ఏం అన్నారు మాష్టారూ! మీరు దాన్ని తయారుచేయలేదన్నారు కదూ! నేను వొప్పుకుంటాను. కాని యిది గవర్నమెంటుకూడా తయారు చేయలేదండీ. ఎవడో యింట్లో ప్రింటు చేసుకున్నాడు. దాన్ని తీసుకొచ్చి మీకు అంటగట్టేడు. యిది యింకెవరికేనా యిచ్చి ఉంటే పోలీసులతో గొడవ పడాల్సివచ్చి ఉండేది. అంటూ కౌంటర్ కన్నంలోంచి తిరిగి యిస్తూ యిది తీసుకుని యిరవై అయిదురూపాయలు యివ్వండి" అన్నాడు.

వాసు ముఖంలో నెత్తురుచుక్కలేదు. అతికష్టంమీద వీరిదగ్గరా వారిదగ్గరా అప్పుచేసి యింటర్వ్యూకి అని కొద్ది డబ్బులతో హైదరాబాదు వచ్చేడు. ఇంటర్వ్యూ పదిగంటలకల్లా అయిపోనడంతో మొదలు టిక్కెట్టు కొనుక్కుని కొంతసేపు కాలక్షేపం చేసి రెండుగంటల ట్రైనులో వెళ్ళిపోదాం అనుకున్నాడు. కాని యిప్పుడో—

అన్ని జేబులూ వెతికి చిల్లరంతా ఆఖరికి అయిదుపైసలతో లెక్కపెడితే యిరవై అయిదుకు యింకా పదిపైసలు తక్కువుంది.

"పదిపైసలు తక్కువుంది" అన్నాడు దీనంగా.

"ఫర్వాలేదు లెండి" అంటూ అతను ఆ చిల్లరంతా తీసుకుని టిక్కెట్టు యిచ్చేడు. ఉసూరుమంటూ టిక్కెట్టూ జాలీనోటూ జేబులోపెట్టుకుని కొంచెం తల తిరుగుతూన్నట్టయితే బెంచీమీద వచ్చి కూర్చున్నాడు.

ఊహించి అతికష్టపడి చదివేడు. వారంరోజుల నుంచి ఖర్చులకంటూ ఒకపూట తింటూ మరో పూట పస్తుండి ఈ డబ్బు జమచేసాడు. ఆఖరి రెండు రోజులూ బ్రెడ్ మాత్రమే తినివున్నాడు.

తన కష్టాలకు ఫలితం అందిందా అన్నట్టు యింటర్వ్యూలో సెలక్టు అయ్యేడు. తొందరలో అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ పంపిస్తామన్నారు.

ఆ మాటవినగానే తనలో ఆకలి ఉధృతమైంది. ఇక ఆపుకోలేనేమో అనిపించింది. స్టేషన్ దగ్గరలోనే వుంది. టికెట్ తీసుకోవాలి. ఎందుకంటే తనకు ఈ ప్రయాణం అతిముఖ్యం. అమ్మకు ఈ సంగతి చెప్పాలి. అని టిక్కెట్టుతీసుకొని హోటల్‌కు వెళదామనుకున్నాడు కాని ఇప్పుడు జేబులో ఒక్క పైసాలేదు. కుర్చీలో కూర్చుని కళ్ళుమూసుకొని తలపట్టుకున్నాడు. ఐదునిముషాలు, పది నిముషాలు తనప్రక్క ఎవరో కూర్చున్నట్లయ్యింది. తలమీద నుంచి చేతులు తీసేసి కళ్ళుతెరిచి ప్రక్కకు చూసాడు. ఒక నలభై ఏళ్లతను. ఏదో తెలుగు మేగజైన్ చదువుతున్నాడు. అతని ఒళ్ళో మరో తెలుగుపత్రిక వుంది.

ఇకవుండను నన్ను తృప్తిపరచకపోతే అన్నట్టుంది కడుపు. ఇంత ఆకల్ని కొద్దిగా అయినా తీర్చకపోతే తను రాత్రిదాకా వుండలేదు. ప్రక్కనవున్న అతనితో "మేష్టారూ" అన్నాడు వాసు.

బైఫోకల్ లెన్స్ బట్టతలవున్న అతను తలెత్తి "ఏంకావాలి?" అన్నాడు. "ఒకసారి పత్రిక ఇవ్వరూ?" అతను తీసుకోండి అన్నట్టు వాడి చూపించాడు.

పత్రిక ఈ కొసనించి ఆ కొసవరకు తిప్పుతూ ఒక్క పేజీలో ఆగిపోయేడు. అతని ముఖం వికసించింది. చిన్న చిరునవ్వులాటిది పెదాల చివర మొదలయి అక్కడే అంతం అయింది.

వొక్కసారి ఆ పేజీ అంతా చదివి తిరిగి అతనికి పత్రిక అందజేస్తూ "మీదేఊరండీ" అన్నాడు.

అతను అనుమానంగా చూస్తూ ఈ ఊరే అన్నాడు. ఇక్కడికి కలాసిగూడా ఎంత దూరమో చెప్పగలరా అన్నాడు.

"రెండు ఫర్లాంగులు" అని "ఎందుకు" అన్నాడు అతన్ని అనుమానం ఇంకా వెంటాడుతుంటే.

"ఏంలేదు మా బంధువు వొక ఆమె ఉంది. ఎలాగూ రైలు రావడానికి ఇంకా రెండుగంటలు ఉందికదా. కొకసారి వెళ్ళి పలకరించి వద్దాం" అని.

క్రొత్తవాళ్ళతో పరిచయం అన్నా, మాట్లాడడం అన్నా అతనికి బెదురు అందుకే ఎవరైనా పలకరిస్తే ముఖ్యంగా ప్రయాణాలలో తగినంత కారణం కనపడేదాకా, తన్ను ఎదుటి వ్యక్తి దోచుకోడానికే ఈ ప్రయత్నాలుఅన్నీ — అన్న మనస్తత్వం అలవరచుకున్నాడు.

"నడిచి వెళితే పదినిముషాలూ, రిక్షాలో అయితే రూపాయి. ఎండ ఎక్కువగా ఉంది రిక్షాలో వెళ్ళండి. మీరు ఈ ఊర్లో ఎంత అని అడిగితే క్రొత్తవాడు అనుకుని



యాభై రూపాయలు. అతని ముఖం చెమటతో తడిసిపోయింది. భుజానికి వేలాడుతూన్న ఎయిర్‌బాగ్‌తో నల్లని త్రాగేనీరు అన్న కూలర్ దగ్గరికి వచ్చి నల్లాని వత్తేడు. వేడిగా కాపడానికి సరిపోయే అంత వేడితో నీరు వచ్చింది.

ఆ నీరుతోనే మొఖం కడుక్కున్నాడు. బాగ్‌లోంచి తువ్వాలుతీసుకుని ముఖాన్ని తుడుచుకుని, తిరిగి తువ్వాలుని బాగ్‌లో పెట్టేసుకున్నాడు.

అతనికి వారంరోజులనుంచి తన చర్య అంతా జ్ఞాపకం వచ్చింది. తను సరిగ్గా భోజనంచేసి వారంరోజులు అయింది. ఈ ఇంటర్వ్యూ తనకి ముఖ్యం. ఈ ఉద్యోగం తనకిరావాలి లేకపోతే ఇక తను తల్లిని దక్కించుకోలేడు. ఇప్పటికే ఆమె వంటపనులకు వెళుతూ తనవొళ్ళును హూనంచేసుకొంది.

అందుకే ఇంటర్వ్యూలో ఎన్నిరకాల ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగగలరో అన్నింటిని తను

మూడురూపాయలు అంటారు. అందుకే రిక్షాలో కూర్చుని కలాసిగూడా పోనివోయ్. రూపాయి ఇస్తాను ఎండ ఎక్కువగా ఉంది కాబట్టి అనండి" అంటూ ఒక ఉచిత సలహా పారేసేడు.

"థాంక్సండీ! అని బాగ్‌లోంచి అద్దంతీసి టవల్‌తో ముఖాన్ని తుడుచుకుని దువ్వెనతీసి శుభ్రంగా తల దువ్వుకున్నాడు. అప్పటివరకూ బయటేవున్న చొక్కాని టక్‌చేసి "వెళ్ళొస్తాను థాంక్సండీ!" అంటూ బయలుదేరేడు.

ఇప్పుడు అంత ఎండలో నడుస్తూన్నా అతని మనస్సునిండా ఆలోచనలే.

కలాసిగూడాకి దగ్గరవుతున్న కొద్దీ అతని భావాలు, రూపుదిద్దుకోసాగేయి ఒక కొలికికి.

తను ఇప్పటివరకు జరిపిన ఇంటర్వ్యూలు ఒక రకం. కాని ఈ ఇంటర్వ్యూ మరోరకం. ఇందులో తను తప్పకుండా గెలవాలి.

గెలుపుతనదే అని అన్న ధైర్యం వొస్తున్నకొద్దీ తనలో ఆకలి కొంచెం వెనుకంజవేయ జొచ్చింది.

ఇద్దరి ముగ్గురిని అడిగి ఆ ఇల్లే అని నిశ్చయించుకున్న తర్వాత తలుపు ముందు నిలబడ్డాడు.

కాంపౌండ్‌గేటు లేకపోయినా ఆ ఇంటికి అరుగులు ఉన్నాయి. మెట్లెక్కి అరుగుమీద నిలబడి శుభ్రంగా ఉన్న ఇంటి తలుపు ప్రక్కన ఉన్న కాలింగ్ బెల్ మ్రోగించేడు.

అప్పటివరకు ఉన్న నిశ్శబ్దం చెదిరినట్టు లోపలినుంచి అలికిడి వినిపించింది.

అటు తర్వాత తలుపు తెరిచిన చప్పుడు.


ఎవరో మొగ అతను లుంగీలో ఉన్నాడు. తన్ను ప్రశ్నార్థకంగా చూస్తూ "ఎవరు కావాలండీ" అన్నాడు.

"ఇందుమతీ దేవిగారు" అన్నాడుతను.

"ఎవరు వచ్చారు అని చెప్పను" అన్నాడు అతను.

అతనికి వెంటనే "రాజమండ్రినుంచి యూసుఫ్ అని చెప్పండి" అన్నాడు.

"అతను కూర్చోండి అని ఇందూ! నీ గురించి



రాజమండ్రి నించి ఎవరో వచ్చేరు" అన్నాడు.

తను కూర్చీలో కూర్చున్నాడు. "ఇందూ అనిపిలిచిన అతను మంచినీళ్ళు తీసుకుంటారా" అన్నాడు. తను తల ఊపేడు.

ఇంతలో ఒక ముప్పైఏళ్ళ చామనఛాయ మారుపాళ్ళా ఆంధ్రుల ఆడపడచులా ఉన్న ఆవిడ గ్లాసులో నీళ్ళు తీసుకుని వచ్చి అందించింది.

గ్లాసును అందుకుంటూ తడబడే మాటలతో నమస్కారం అని "నేను యూసుఫ్ అని మీ అభిమానినండీ!" అన్నాడు.

యూసుఫ్... యూసుఫ్... యూసుఫ్... ముస్లిం పేరు. ఎండాకాలంలో పన్నీటి జల్లులా... స్వాతి చినుకులా... ఆమె చెవులకు సోకింది.

ఆమె అలానే నిలబడిపోయింది ఇది నిజమా అన్న సంభ్రమంలో. నేను మీకు పరిచయం లేదు కాని, మీరు మాత్రం నాకు పరిచయం అండీ! మీ రచన ఆదినించి విడవకుండా చదువుతున్న వాడ్ని. పత్రిక ఎప్పుడు వస్తుందా. ఎప్పుడు మీ సీరియల్ చదువుతానా అని పత్రిక వచ్చినప్పటినించీ తిరిగి మరో పత్రిక వచ్చేదాకా తహతహలాడి పోతున్నాను.

మీ నవల నన్ను ఎలా స్పందిస్తూందో నేను పత్రికకు ఎన్ని ఉత్తరాలురాసేను అనుకున్నారు.

దేవుడు నాకు వరం ఇచ్చినట్టు ఈ వారం ఉత్తరాలలో నా ఉత్తరం మీ నవల గురించి ప్రచురించేరు కూడా. నా ఆరాధ్య రచయిత్రికి సంచలనం కలుగజేస్తుండే విధాన్ని పెన్నుతో కాదు రక్తంతో రాసేనండీ. పత్రికలవాళ్ళు వేసుకోరు కాని లేకపోతే నా ఉత్తరాలతోనే పత్రికంతా నింపివేసే వాడిని..." మాట్లాడుకుంటూ పోతున్నాడు.

అతని వాక్ప్రవాహం... అతని గుండెలలోంచి వస్తూన్న స్వచ్ఛమైన తెలుగు శబ్దాలూ, ఉచ్చారణా ఇందుమతిని కొత్తకొత్త అనుభూతులతో ముంచెత్తేసేయి.

ఇప్పటివరకూ తెలుగువాళ్ళే అభిమానులంటూ

ఉత్తరాలు రాసేరు. తన్ను వొచ్చి కలిసేరు. అదీ ఈ వూరి వాళ్ళే.

కాని ఇప్పుడో, పొరుగూరి నుంచి అదీ ఈ రోహిణీ ఎండల్లో... వొక ముస్లిం కుర్రాడు... ఎన్నోమైళ్ళ దూరంనించి తన్నువచ్చి కలుస్తున్నాడంటే... నిజంగా తమ జీవితంలో ఏదో సాధించినట్టు అనిపించింది.

అమాయకమైన ముఖం ఇరవై రెండేళ్ళు నిండని ఆ విగ్రహం, అభిమానంతో చూసింది అభిమానిని.

అతని మాటలు ఇంకా ఆమె చెవిలో వినబడుతున్నాయి. "నేను ఎన్ని ఉత్తరాలు రాసేనండీ. వొక్కదానికీ మీ దగ్గరనించి సమాధానం రాలేదు. వొక్క రెండు ముక్కలు రాసి ఉంటే నేను ఎంత సంతోషపడిపోయే వాడిని"

తను తప్పుచేసింది. వొక్క రెండు మాటలు రాసి పడేయవలసింది. ఆ మాటలు ఎంత నోదార్చేవో.

"మీ దగ్గరనించి ఉత్తరం పొందే అదృష్టంలేని వాడిని. కనీసం మీ దర్శనం అయినా పొందే అదృష్టం ఉంటుందా లేదా అని నన్ను నేను పరీక్షకు పెట్టుకున్నాను. నిజంగా సుకృతం అంటే నాదేనండీ. నా రచయిత్రిని నేను కలుసుకోగలిగేను..." అంటూ తిరిగి దండంపెట్టేడు.

వొక ప్రక్క ఆనందం, మరో ప్రక్క జాలి — రెండూ సమానస్థాయిలో కదిలిస్తూంటే ఈ కుర్రాడిని నోదారుద్దామని "రాద్దాం" అనుకున్నాను. కాని ఏంటో వొకవారం ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వగానే మరోవారం న చ్చేస్తూంది. అయినా మీకు తెలుసుగా కథ ఎంత బిగువుగా ఉందో ఈ సమయంలో ఏకాగ్రత చెదిరితే కథ దెబ్బతింటుందేమో అని ఎవ్వరికీ ఉత్తరాలు రాయలేదు.

నవల పూర్తిచేసి తీరుబడిగా రాద్దాం అని అనుకున్నాను.

మీ అభిమానినై ఉండి అంతదాకా ఎలా నోపిక పట్టగలనండీ అయినా మీ నవల మొదటివారం చద వగానే అనుకున్నాను తెలుగులో ఒక క్రొత్తశకం ఆరంభమైనదని మొదటి నవలలోనే ఇంత ఎత్తుకు ఎదిగిపోయిన వారు ఈ శతాబ్దంలోనే లేరండీ.

తన మాటలు తనకే ఎబ్బెట్టు అనిపిస్తూన్నట్టనిపించింది వాసుకి. తను శ్రుతిమించుతున్నాడా అని వొక్కనిముషం ఆగేడు.

ఆమె అపూర్వమయిన వీణానాదాన్ని వింటూన్నట్టు అవునండీ! చాలామంది అలానే అంటున్నారు. తొలి రచయితలలో నేను ఎంత శత్రువైపోయేనో... మీకు చెప్పలేను. వాళ్ళపేరు ఎక్కడ తక్కువవుతూందో అని అదిరిపోతున్నారండీ.

వాసు గడియారాన్ని చూసి ఇక నేను వెళ్తానండీ లేకపోతే మీల్సుకట్టేస్తారు అన్నాడు లేస్తూ.

"మీరు భలేవారే! అంతదూరంనుంచి మా ఊరువచ్చి హోటలులో భోజనం చేస్తారా. ఇక్కడే చేయాలి" అంటూ లేవబోయింది.

"మీకెందుకండీ శ్రమ నేను హోటలులో తింటాను" అంటూ లేచినిలబడ్డాడు.

"మీ అభిమాన రచయిత్రిగా శాసిస్తున్నాను. మీ భోజనం ఇక్కడే! కూర్చోండి" అంటూ లోనికి వెళ్ళి ప్లేటులో అన్నీ పెట్టి తీసుకువచ్చింది.

అప్పటిదాకా జోకొట్టబడ్డ ఆకలి ప్లేటులోని భోజనాన్ని చూడగానే విజృంభించింది.

కాని తన ఆకలిని కనిపించనీయకుండా మొహమాటంగా తినసాగేడు. తింటూ సామాజిక స్పృహ చైతన్యం వీటి గురించి లెక్చరిచ్చేడు.

జీవితంలో అరగంట తను తిని ఎరుగడు. అభిమానిని ఆరాధ్యదైవం తినిపించే సీను అది.

భోజనం చేసి చేతులు కడుక్కుంటూ "మీరు నాకో వరం ప్రసాదించాలి" అన్నాడు.

"ఏంటి" అన్నట్టు చూసింది.

"నా ఉత్తరాలన్నిటికీ కాకపోయినా నెలకొక ఉత్తరానికయినా మీరు విధిగా జవాబిచ్చే వరం ఇస్తారా!"

"తప్పకుండా!" అంది వరాలు ఇవ్వడమే తన వృత్తిలా.

బాగ్ భుజానికి పెట్టుకుని వెళ్ళబోతూ ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా—

జేబులోంచి యాభైరూపాయల నోటుతీసి "నాకు ట్రైనుకు టైము అయింది. రిక్షాలో వెళ్ళాలంటే చిల్లర లేదంటాడు. మీరు చిల్లర ఇవ్వరా!" అన్నాడు.

అదెంత భాగ్యం అన్నట్టు క్షణంలో చిల్లర తెచ్చి ఇచ్చింది. డబ్బంతా జేబులో పెట్టుకుని వెళ్ళబోతూ తిరిగి ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా జేబులోంచి పదిరూపాయల నోటుతీసి "మీ ఆటో గ్రాఫ్ చేయరూ!" అన్నాడు.

వళ్ళంతా ఆనందమై వంకరలు తిరిగిపోతూ పదిరూపాయల కాయితం మీద సంతకంచేసి అతనికి ఇచ్చింది.

మహాప్రసాదం! అలా అత్యంత భక్తితో అందుకుని జీవితంలో తిరిగి ఇలాంటి అవకాశం ఎప్పుడువస్తుందో! అది నిట్టూర్పో! లేకపోతే... అతనికే తెలియదు.

తను సందుతిరిగేదాకా ఆమె తన్ను చూస్తుంటుందనీ తనకి తెలుసు.

సందు తిరగగానే ఆటో అంటూ పిలిచేడు. ఆటో ఆగింది. "స్టేషన్" అన్నాడు. అయిదు రూపాయలు సార్.

"త్వరగా పోనీయ్. ఇంకో రూపాయి ఎక్కువ ఇస్తాను" అంటూ కూర్చున్నాడు. ఆటో ఎక్కుతూంటే అతని మనసులో ఒక వ్యక్తి మెదిలేదు. అతనే రచయితలకూ, రచయిత్రులకూ అభిమానులంటే క్రేజ్ తెచ్చిపెట్టిన యుగకర్త. శక కర్త.

*



జూ

ఆరుగురు పిల్లలతో జూకెళ్ళి ఇంటికి తిరిగి వచ్చారు రామలక్ష్మి నందనరావు దంపతులు. కాస్సేపటిలోనే రామలక్ష్మి ఏడుస్తూ భర్త దగ్గిరకొచ్చి "మన పిల్లల్లో ఇద్దరు లేరండీ! పొరపాటున రెండు కోతుల్ని మోసుకొచ్చాం" అంటూ బావురుమంది.

"అయ్య బాబోయ్!" అంటూ రెండు కోతుల్ని భుజాన వేసుకొని జూకి పరిగెత్తాడు నందనరావు.

—పి.హిమజాదేవి
(చిలకలూరిపేట)

కోరిక

